జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

నిజామాబాద్ | మంగళవారం 5 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 92 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పట్టించుకునే వారే కరువయ్యారు

## దొడ్డు రకం కొనడంలేదని నిరసన

## మోర్తాడ్‌లో రైతుల ర్యాలీ, రాస్తారోకో



**మోర్తాడ్, మే 4:** దొడ్డు వడ్లు కొనుగోలు చేయడంలేదని, రైస్ మిల్లర్లు క్వింటాలుకు పది కిలోల కడ్తా అడుగుతున్నారని ఆగ్రహించిన రైతు లు మోర్తాడ్ మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై సోమవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..రైస్‌మిల్లర్లు పది కిలోల కడ్తా అడుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కడ్తాలో అధికారులకు వాటా ఉండి ఉంటుందని, వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలోలేని కడ్తా ఇప్పుడు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కష్టపడి పండించిన పంటను విక్రయించడానికి తెస్తే పట్టించుకునే వారే కరువయ్యారని, ప్రభుత్వ తీరుతోనే రోడ్లపైకి రావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. 15 రోజులుగా కొనుగోలు కేంద్రాలకు రాని తహసీల్దార్ రైతులు రోడ్డెక్కితేనే వచ్చారని, తాము రాస్తారోకో చేస్తున్నారని తెలిసి ఆదివారం లారీల కాంట్రాక్టర్లు, రైస్‌మిల్లర్లతో మాట్లాడడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండుసార్లు జిల్లాస్థాయిలో సమావేశమై కొనుగోలు చేయాలని నిర్ణయించినా, ఎందుకు కొనుగోలు చేయడంలేదని ప్రశ్నించారు. దొడ్డు వడ్లు పండించవద్దని చెబితే పండించబోమని, పండించిన తర్వాత రైతులను రోడ్లపాలు ఎందుకు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 15 రోజులుగా కాంటా చేయని వడ్లు అకాల వర్షాలు వస్తే పరిస్థితి ఏమిటని నిలదీశారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**'యూరియా యాప్'ను రద్దు చేయాలి**

యూరియా యాప్‌తో చాలా మంది రైతులకు యూరియా దొరకడం లేదని, దానిని రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు తహసీల్దార్ కృష్ణ వచ్చి సముదాయించే ప్రయత్నం చేశారు.



# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు



రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతుల తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో భాను శ్రీ మాట్లాడుతూ..! నేల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన,సమతుల్య ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం,పంట రుణాలు,వ్యవసాయ యాంత్రీకరణ, రైతులు ఎప్పటికప్పుడు పంట మార్పిడి చేయడం వలన అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని ముఖ్యంగా రైతులు అధిక దిగుబడి వచ్చే పంటల ఎంపికను అదేవిధంగా యాజమాన్య సస్య సంరక్షణ పద్ధతులను అలవర్చుకోవడం మంచిదని తెలిపారు. ఏఈఓ రాకేష్ మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది.పంట కోతలు అనంతరం రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని పలు సూచనలు చేయడం జరిగింది.యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా వాడకాన్ని పెంచాలని సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హన్మయొల్ల నవీన్,ఇస్సన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రేటరి రంగు రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ అమ్ముల పశు పతి,మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావూఫ్,రైతులు పాల్గొన్నారు.




# వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రులు, ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సోమవారం వరి కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే ఐదు రోజుల పాటు అకాల, అనూహ్య వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని జిల్లా పరిపాలనలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కొనుగోలు చేసిన వరి వర్షాలకు తడవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ రెడ్డి స్పష్టం చేశారు

**ప్రతిపక్షాల కల్లి బొల్లి మాటలు విని రైతులు ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు.**

**డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 4** డిచ్పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో అండగా ఉన్నదని ఈ ఏడాది జిల్లాలో సుమారు 4 లక్షల 35 వేల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, జిల్లాలో ఐకెపి, సొసైటీ ల ద్వారా మొత్తం 737 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేసి నాలుగు లక్షల పదివేల ఎనిమిది వందల 35 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటివరకు సుమారు 45,350 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లు, ఇప్పటికే 24 వేల 3 వందల నలభై రెండు మంది రైతులకు 5 వందల 11 కోట్ల 25 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేయడం జరిగిందని, ప్రతిరోజు 60 నుంచి 70 కోట్లు రైతులకు ధాన్యం డబ్బులు వారి వారి ఖాతాలలో ప్రతిరోజు



జమ చేస్తున్నామన్నారు. రైతుల వద్ద నుంచి దొడ్డు రకాలు కొనుగోలు చేయడానికి కొంత సమయం ఆలస్యమైందని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వంమేనని దొడ్డు రకాల కొనుగోలుకు అనుమతి ఇవ్వలేదని కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన తర్వాతనే కేంద్రం అనుమతితోనే దొడ్డు రకాలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతుల కోసం కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని .జిల్లాలో మొత్తం 32 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.

కేంద్ర ప్రభుత్వం పసుపు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని గతంలో 2008 వ సంవత్సరంలో పసుపు క్వింటాలుకు 16,000 పలికిందని 2026 లో కూడా అదే ధర అంటే రైతులు ఎంత మేరకు నష్టపోతున్నారని, నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన తరువాత లాభాల బాటలో ఉండాలి కానీ పసుపు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నాగేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్ , మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నరసయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, ధర్మ గౌడ్, డాక్టర్ షాదుల్లా, యాదగిరి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంగారెడ్డి, న్యాస రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ సాయిలు, సీనియర్ నాయకులు రాజారామ్, శ్రీనివాస్ గౌడ్,

# వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని పరిశోధనలకు అనువైన నేలలో ఏర్పాటు చేయాలి- విద్యార్థి సంఘాల ఐక్యవేదిక జిల్లా కలెక్టర్ వినతి

**తెలంగాణ యూనివర్సిటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని ఉపసంహరించుకోవాలి**

**తెలంగాణ యూనివర్సిటీ భూములా జోలికి వస్తే ఊరుకోం ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, యన్ఎస్యూఐ, ఏఐపిఎస్యూ డిమాండ్**

**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 4** ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, యన్ఎస్యూఐ, ఏఐపిఎస్యూ ల ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ స్థానిక జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘు రామ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రమైన నిజాంబాద్ జిల్లాకు వ్యవసాయ యూనివర్సిటీని అందించడం శుభ సూచకం అనే అన్నారు. అయితే వ్యవసాయ యూనివర్సిటీ ని అనువైన నేలలో ఏర్పాటు చేయకుండా గుట్టల్లో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే విద్యార్థులకు రైతాంగానికి పరిశోధనలు చేయడానికి ఉపయోగకరంగా ఉండే అవకాశం లేదని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమిని ఈ విశ్వవిద్యాలయానికి ఇవ్వడం అంటే తెలంగాణ యూనివర్సిటీని ఈ విద్యార్థిలోకాన్ని వంచించడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 100 ఎకరాలే కాదు ఆ యూనివర్సిటీ అభివృద్ధి చెందాలంటే కనీసం 200 ఎకరాలను మరియు అనువైన నేలను అందిస్తేనే ఆ విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూరు నియోజకవర్గంలో పసుపు, జొన్నలు, పొలాలు ఉన్న




అనువైన నేలలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు 200 ఎకరాలను ప్రభుత్వం కట్టబెట్టాలని అన్నారు. లేదా నిజామాబాద్ నగరంలో నడి ఒడ్డున ఎలాంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు లేనందున నగరంలో ఏర్పాటు చేసిన ఇక్కడి ప్రజలకు విద్యార్థులకు అనేక ఉద్యోగాలు, అవకాశాలు లబ్ధి చేకూరే అవకాశం ఉందని కాబట్టి వ్యవసాయ యూనివర్సిటీని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయకుండా ఇతర నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తే ఆ నియోజకవర్గము అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని ఈ అంశాలను జిల్లా కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు సానుకూలంగా స్పందించి ఆలోచిస్తామని అన్నారు. అదేవిధంగా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఆలోచించాలని లేకపోతే భవిష్యత్తులో విద్యార్థి సంఘాలుగా అనేక పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్కా గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, ఎన్ఎస్యూఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు శ్రీశైలం , ఏఐపీఎస్యు జిల్లా నాయకులు గోపాల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్, దిలీప్, నీరజ్, గౌతం, ఆకాష్, తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాక మనస్తాపం. యువకుడి మృతి

**కుటుంబ కలహాలే కారణమా**

**కోటాలపల్లి గ్రామంలో కలకలం.. దర్యాప్తు చేపట్టిన దేవునిపల్లి పోలీసులు**

**కామారెడ్డి రూరల్, మే 4 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలచివేసింది. భార్య కాపురానికి రాకపోవడం, దంపతుల మధ్య నెలకొన్న కుటుంబ విభేదాలు ఓ యువకుడి ప్రాణాలను బలిగొన్నాయి. గ్రామానికి చెందిన కల్లూరి మహేష్ అనే యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరి మహేష్‌కు వయస్సు 30 నాలుగు సంవత్సరాల క్రితం భిర్కూర్ చెందిన యువతితో వివాహం జరిగింది. అయితే వివాహం జరిగిన నాటి నుంచే దంపతుల మధ్య అనేక విషయాలపై తరచూ విభేదాలు చోటుచేసుకుంటుండేవని సమాచారం. ఈ వివాదాలు రోజురోజుకు పెరుగుతుండటంతో ఇద్దరి మధ్య దూరం ఏర్పడింది. ఇటీవల భార్య కాపురానికి రాకపోవడంతో మహేష్ తీవ్ర మానసిక ఆవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు



చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. కొంతసేపటి తరువాత కుటుంబ సభ్యులు గమనించి అపస్మారక స్థితిలో ఉన్న మహేష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం కామారెడ్డి మెడికేర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగినా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచాడు. మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు ఎస్ ఐ భువనేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాలు, దంపతుల మధ్య ఉన్న




వివాదాలు, ఇతర కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపడుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మహేష్ మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామస్థులు, బంధుమిత్రులు కుటుంబాన్ని పరామర్శిస్తూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కోటాలపల్లి గ్రామంలో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశాలు**

**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)**
రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రులు, ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సోమవారం వరి కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే ఐదు రోజుల పాటు అకాల, అనూహ్య వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని జిల్లా పరిపాలనలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
కొనుగోలు చేసిన వరి వర్షాలకు తడవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**జారీ చేసిన ముఖ్య సూచనలు:**
కొనుగోలు చేసిన వరిని తక్షణమే పీపీసీల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలి. తగినంత తార్పాలిన్‌లు ఏర్పాటు చేసి అన్ని నిల్వలను సరిగా కప్పాలి.
డన్నేజ్ ఏర్పాటు చేసి తేమ నేలకు తగలకుండా సురక్షితంగా నిల్వ చేయాలి. కొనుగోలు కేంద్రాల్లో నీటి నిల్వ లేకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలి.
వర్షాల సమయంలో పీపీసీల వద్ద 24 గంటల పర్యవేక్షణ




నిర్వహించాలి. అత్యవసర తరలింపుల కోసం తగిన సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచాలి. వరి తరలింపులో అంతరాయం లేకుండా రైస్ మిల్లర్లు, రవాణా సంస్థలతో సమన్వయం కొనసాగించాలి. రైతులకు అవగాహన కల్పించి, వరి గుంపులను కప్పడం, చుట్టూ కాలువలు త్రవ్వడం ద్వారా దిగుబడిని రక్షించుకునేలా సూచించాలి. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సజావుగా, సమర్థవంతంగా వరి కొనుగోలు కొనసాగేందుకు




ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్డీఓ సురేందర్, సివిల్ సప్లైస్ వెంకటేష్, డీఎం శ్రీకాంత్, డీసీఓ రామ్మోహన్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్, మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిఎస్పిగా యస్ మధుసూదన్ బాధ్యతల స్వీకరణ



**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పి) గా యస్. మధుసూదన్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి కి పూల మొక్కను అందజేశారు.

## భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జె. నరేష్ బాధ్యతల స్వీకరణ

**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లాలో భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జె.నరేష్ కుమార్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి కి పూల మొక్కను అందజేశారు.



## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే





**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి పట్టణంలో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పాత బస్టాండ్ వద్ద కాలిపోయిన పూల, పండ్ల దుకాణాలను సోమవారం కౌన్సిలర్ల బృందంతో పరిశీలించి, వ్యాపారస్థులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన వ్యాపారస్తులతో మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దుకాణాలు కాలిపోవడం దురదృష్టకరం అని, వ్యాపారస్థులు వ్యాపార సామాగ్రి మరియు దుకాణం నిర్మాణం మొత్తం నష్టపోయారని అన్నారు. అక్కడ ఉన్న 22 దుకాణ దారుల వివరాలు పూర్తి సమాచార ఇవ్వాలని, వారికి సాధ్యమంత తొందరగా ప్రభుత్వం తరుపున ఐరన్ నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. అంత లోపు కాలిపోయిన వస్తువులను అన్నింటినీ తీసేసి స్థలం చదును చేయాలని సూచించారు. కాలిపోవడం ద్వారా నష్టపోయిన మొత్తం లో ప్రభుత్వం తరుపున రావాల్సిన పరిహారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## చలివేంద్రం ప్రారంభం...

**రుద్రూర్, మే 4 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ బాల గంగాధర్, ఎపిఓ అరవింద్, పంచాయతీ సెక్రటరీ ప్రేమ్ దాస్, వార్డు మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.




## హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన మురళీమోహన్



**సదాశివనగర్, మే 04 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మురళీమోహన్. కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. సోమవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. ఆయన సర్వీసులో క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. పదోన్నతి రావడం ఆయన కృషికి తానే గుర్తింపుగా భావించబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు సహచర సిబ్బంది ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం బిఎస్పి నూతన కమిటీ ఎన్నిక..



**ప్రజా జ్యోతి బోధన్ మే. 4..**
బోధన పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆకాష్ ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ప్రదేశాల కడప జిల్లా బోధన్ నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం కోసం నూతన కమిటీని నియమించాలని జిల్లా అధ్యక్షులు సింగారి పాండు ఆధ్వర్యంలో జరిగిన అసెంబ్లీ ఇన్చార్జిలు బాగోరే గంగాధర్ రమేష్ దాస్ అధ్యక్షుడుగా రెడ్డి సాయిలు ఉపాధ్యక్షుడుగా.ఎం. విభూది ప్రధాన కార్యదరషి చంద్రశేఖర్ కార్యదర్శిగా బైరికరన్ కోశాధికారిగా కంచ భూమేష్ ఈ సి నెంబర్ రవి సుభాష్లను ఎంపిక చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేయాలని మండల స్థాయి నుంచి బూతు స్థాయి వరకు వాటిని బలపతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు

## చెరువులో పూడిక తీత పనులను పరిశీలించిన అధికారులు.

**రుద్రూర్, మే 4 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ గ్రామ శివారులోని చెరువులో పూడిక తీత పనులను సోమవారం తహసిల్దార్ తారాబాయి, ఆర్ ఐ రాజేష్, డిప్యూటీ తహసిల్దార్ సురేందర్ నాయక్, ఇరిగేషన్ డిఈఈ మహమ్మద్ రఫీ, ఇరిగేషన్ ఏఈ శృతి లు పరిశీలించారు. చెరువులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పలు రాష్ట్రాల్లో బీజేపీ ఘనవిజయం

కమ్మర్‌పల్లిలో మిన్నంటిన సంబరాలు



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి )** మే 4: దేశంలోని పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు నిర్వహించాయి. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, మోదీ నాయకత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ తమ సంతోషాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ఈ విజయానికి కారణమని, ప్రజలు దేశాభివృద్ధి వైపు మొగ్గు చూపుతున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా బెంగాల్ వంటి రాష్ట్రాల్లో పార్టీ సాధించిన ఫలితాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని వారు అభివర్ణించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్కొండ లో ఘనంగా రైతువారోత్సవాలు



**ప్రజా జ్యోతి, బాల్కొండ**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక లో భాగంగా సోమవారం బాల్కొండ మరియు వన్నెల్ రైతు వేదికలలో రైతు వారోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భీంగల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు లావణ్య, రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఓ లావణ్య మట్టి నమూనాలను తీసే విధానం, నేల ఆరోగ్యం, సమీకృత ఎరువుల యాజమాన్యం, నిగ్రాణి సమితుల ఏర్పాటు, అలాగే వినియోగ దారులు ఇష్టపడే వరి సన్న, దొడ్డు రకాల గురించి మరియు నానో ద్రవరూప ఎరువుల ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోదా భూమేశ్వర్, ఏఈవోలు నిహారిక, రేష్మ మరియు రైతులు పాల్గొన్నారు.
గంగాధర్,బీజేపీ నాయకులు తోపారం అశోక్, ఠాకూర్ రాము, తోట నవీన్, ఆరెపల్లి రవీందర్, నందిన్, లింగం, రాంకిషన్, పవన్, శివ, అనిరుద్, నవనీత్, తోట నాగేష్, రాజేష్, ఇదన్ రావు, శుభాష్, రాజు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నాయకుల విజయోత్సవ సంబరాలు.

**రుద్రూర్, మే 4 (ప్రజా జ్యోతి) :** పుదుచ్చేరి,అస్సాం,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడంతో రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద బీజేపీ పార్టీ శ్రేణులు సోమవారం రాత్రి సీట్లు పంచుతూ, టపాకాయలు పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ,కటికే రామ్ రాజ్, పార్వతి మురళి,ఎముల గజేందర్, కృష్ణంరాజు,కళ్యాణి, బెజగం వెంకటేష్,బోజకొండ అనిల్,గాయాక్వాడ్ అనిల్,సతీష్ గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాల్కొండ మండల కేంద్రంలో బీజేపీ గెలుపు సంబరాలు

**ప్రజా జ్యోతి, బాల్కొండ**



ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో మూడు రాష్ట్రాలలో బీజేపీ గెలుపు సాధించిన సందర్బంగా బాల్కొండ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు.అధ్యక్షులు మాట్లాడుతూ బెంగాల్ లో ఇన్ని రోజులు మమతా బెనర్జీ అక్రమ వలసదారులను రాష్ట్రంలో చేర్చుకుని వారికీ ఓటు హక్కు కల్పించి ఓటుంబ్యాంక్ గా మలుచుకొని పాలన సాగించారు.( ఎస్ ఐ ఆర్ )వలన ఆ ఓట్లు తీయడం తో ఈ రోజు ఫలితాలలో ఘోర పరాజయం పాలయిందన్నారు. ప్రపంచ దేశాలకు హైందవ ధర్మాన్ని వ్యాపింప జేసిన స్వామి వివేకానంద పుట్టిన గడ్డ పై కాషాయ జెండా ఎగిరిందన్నారు. శ్యామప్రసాద్ ముఖర్జీ ఎక్కడ ఐతే జనతా పార్టీ స్థాపించారో అక్కడ గెలవడానికి ఇన్ని సంవత్సరాలు పట్టిందని అన్నారు. భారత సరిహద్దు ఇప్పుడు అత్యంత ప్రతిష్టత్మకం అవుతుందన్నారు. మోడీ అమిత్ షా ల పాలన రానున్న తెలంగాణాలో ఇదే ఫలితం వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మం ప్రధానకార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, ఉపాధ్యక్షులు కాల రవి, బూసం సత్యనారాయణ, కిసాన్ మోర్చా మం, కార్యవర్గసభ్యులు తోట చిన్నయ్య, కిసాన్ మోర్చా మం, అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, బీజేవైఎం మం, అధ్యక్షులు శేరియాల సాయి కార్తీక్, ఎస్ సి మోర్చా మం, అధ్యక్షులు చేపూర్ గంగాధర్,బీజేపీ నాయకులు తోపారం అశోక్, ఠాకూర్ రాము, తోట నవీన్, ఆరెపల్లి రవీందర్, నందిన్, లింగం, రాంకిషన్, పవన్, శివ, అనిరుద్, నవనీత్, తోట నాగేష్, రాజేష్, ఇదన్ రావు, శుభాష్, రాజు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపివిజోత్సవాల



**సిరికొండ మండలం (ప్రజా జ్యోతి)మే 4**
పాండిచ్చేరి, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయాలు సాధించిన సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో విజయోత్సవాలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. దేశవ్యాప్తంగా బీజేపీ పట్ల ప్రజలు వ్యక్తం చేస్తున్న విశ్వాసానికి ఇది నిదర్శనం. ఈ విజయోత్సవాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని నినాదాలతో, సంబరాలతో మండల కేంద్రాన్ని మార్మోగించారు. బీజేపీ విజయ పథం నిరంతరం కొనసాగుతుందని, ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో పార్టీ ఎప్పటికీ ముందుంటుందని ఈ కార్యక్రమంలోబీజేపీ నేతలు తెలిపారు.

## ఆర్మూర్ లో ప్రజావాణి ప్రారంభించిన.సబ్-కలెక్టర్




**ప్రజా జ్యోతి; మే : 04 :** ఆర్మూర్ సబ్-కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఆర్మూర్ సబ్-కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగ స్థాయి అధికారులు అందరూ హాజరై పాల్గొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన మొత్తం 4 వినతిపత్రాలు స్వీకరించారు. అందిన వినతులను పరిశీలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించబడతాయని సబ్-కలెక్టర్ హామీ ఇచ్చారు.

## మైలారంలో జరిగిన ఘటనకు ఎస్ఐ రామకృష్ణ వివరణలి

**సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 4** సిరికొండ మండలం ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఒక చిన్న బాబును ఇద్దరు హిజ్రాలు ఆటోలో వచ్చి గోడకు కొట్టిన ఘటనపై బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకూడదని ఫేక్ న్యూస్ ను ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు అలాగే అపరిచితులు వ్యక్తులు లేదా సంఘటనలు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు సంప్రదించవలసిన నంబర్లు సిరికొండ ఎస్సై మొబైల్:8712659857 పోలీస్ స్టేషన్ ల్యాండ్ లైన్ 8712659748 అత్యవసర సేవ:100 నంబర్లకు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు




## సిరికొండలో లైబ్రరీ స్థలాన్ని పరిశీలించిన

ఏఈ తుకారాం

**సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 4** సిరికొండ మండల కేంద్రంలో ప్రతిపాదిత లైబ్రరీ నూతన భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఈడబ్ల్యూఐసిడి ఏఈ తుకారాం స్థల పరిమాణం నిర్మాణ అనుకూలత బట్టి సూచనలను చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఉపసర్పంచ్ గ్రామ శోభన్ గ్రామ కార్యదర్శి వినిల్ పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు త్వరలో పనులు మొదలు పెట్టాలని కోరారు



## సిరికొండ నుండి జేబీఎస్ వరకు బస్సు సౌకర్యం ఇంచార్జ్ డిపో మేనేజర్ సాయన్న వెల్లడి

**సిరికొండ( ప్రజా జ్యోతి)మే 4** ఆర్మూర్ డిపో నుండి సిరికొండ మీదిగా జేబీఎస్ వరకు కొత్త ఎక్స్ప్రెస్ సర్వీసు ప్రారంభమైనప్పుడు డిపో ఇన్చార్జి మేనేజర్ సాయన్న తెలిపారు బస్సు ప్రతిరోజు ఉదయం 8:15 నిమిషాలకు ఆర్మూర్లో బయలుదేరి వేల్పూర్ భీమ్గల్ సిరికొండ కామారెడ్డి మీదుగా మధ్యాహ్నం1:30 జేబీఎస్ చేరుకుంటుందని తిరుగు ప్రయాణం మధ్యాహ్నం 2గంటల కూ బయలుదేరి రాత్రి7 గంటలకు ఆర్మూర్ చేరుకుంటుందని చెప్పారు



## పంటలు బూడిద: మొక్కజొన్న, జొన్నకు అగ్నిప్రమాదం



**రాజంపేట, మే 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లి -- కొండాపూర్ మధ్య ఉన్న వ్యవసాయ పొలాల్లో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి మొక్కజొన్న, జొన్న పంటలు భారీగా దగ్ధమయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పంటలను పూర్తిగా ఆవరించాయి. మంటలు వ్యాపిస్తున్నాయని గమనించిన సమీప రైతులు వెంటనే అప్రమత్తమై కేకలు వేస్తూ అగ్నిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే సాయిరెడ్డికి చెందిన అర ఎకరం మొక్కజొన్న పంట, కేడం బాగయ్యకు చెందిన అర ఎకరం మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమయ్యాయి. అదనంగా సుమారు రెండు ఎకరాల వరకు జొన్న పంట మంటల్లో చిక్కుకుని తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న సమీప గ్రామాల సర్పంచులు గోదావరి నరేందర్ గౌడ్, లలిత బన్సీలాల్, కీసర కృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని రైతులను పరామర్శించారు. నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఎల్లారెడ్డిపల్లిలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా



**రాజంపేట, మే 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. సోమవారం గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా కమరాతి బీరప్ప కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపు గ్రామంలో వైభవంగా నిర్వహించి దేవుడికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా బీరప్ప ఒగ్గు కథ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ గోదావరి నరేందర్, మాజీ సర్పంచ్ బీరయ్య, ఉపసర్పంచ్ నరసయ్య, భీమేశ్వరాలయ చైర్మన్ మైహిపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, నాగభూషణం, దుర్గ్య తదితరులు పాల్గొన్నారు. కురుమ సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు సమీప గ్రామాల ప్రజలు కూడా భారీగా తరలివచ్చారు. కార్యక్రమానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ప్లాస్టిక్ నిషేసిస్తూ తీర్మానించిన పాలకవర్గం

ప్లాస్టిక్ గ్లాసులు వాడితే రూ.3వేలు జరిమానా



**నాగిరెడ్డిపేట్,మే4(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లెబోగూడ తండా గ్రామంలోని పంచాయతీ పాలకవర్గం తమ గ్రామములో ప్లాస్టిక్ నిషేదిస్తూ నిర్ణయం తీసుకున్నారు.దీనిపై అందరు కలిసి సోమవారం తీర్మానం చేశారు. ఇకపై గ్రామములోని చాయి దుకాణాలు,కిరాణా షాపుల యజమానులు ప్లాస్టిక్ గ్లాసులు వాడద్దని,ప్లాస్టిక్ కప్పులో చాయి ఇవ్వద్దని దానివల్ల ఆరోగ్యాలకు హానికరం అని గ్రామస్థులకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామప్రజలకు అవగాహన కల్పించారు.ఎవరైన దుకాణ యజమానులు,హోటల్ యజమానులు ప్లాస్టిక్ కప్పులో వాడితే అట్టి దుకాణానికి రూ.3వేలు జరిమానాకు గ్రామా పంచాయితీ తీర్మానించినట్లు ఆయన తెలిపారు.అనంతరం గ్రామంలోని ప్రతి హోటల్ కు 30 గాజు గ్లాసుల చొప్పున వితరణ చేసినట్లు సర్పంచ్ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామా పంచాయితీ పాలకవర్గం,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుపై పార్టీశ్రేణులు సంబరాలు

నాగిరెడ్డిపేట్,మే4(ప్రజాజ్యోతి);



పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీజేపీ పార్టీ శ్రేణులు టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దొంగ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆచరణకు నోచుకోని హామీలను ప్రజలు గమనిస్తున్నారని,ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని ఎద్దేవా చేసారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బేజ్గం చెరువు తండా గ్రామా సర్పంచ్ భాస్కర్ ,జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీకాంత్,సీనియర్ నాయకులు బోయిని బాలయ్య, నరేందర్ రెడ్డి, కిషన్,కొండ మీరతాయి,గణేష్ ఉపాధ్యక్షులు రాజగంగాధర్,నాయకులు రాజు, విష్ణువర్ధన్, ప్రవీణ్, ప్రశాంత్, నందకిషోర్ సాయిబాబా నాగరాజుగౌడ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పిట్లం, మే 4: (ప్రజాజ్యోతి)**
పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో, రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశంతో అల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ విజయ పోచయ్య చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ పోచయ్య మాట్లాడుతూ, రైతులు తమ పండించిన వడ్లను మధ్యవర్తుల సమస్యలు లేకుండా నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునేందుకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మద్దతు ధరలను పూర్తిగా అందుకునేందుకు ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రైతులు తమ పంటలను శుభ్రంగా, తేమ శాతం నియంత్రణలో ఉంచి కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలన్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఈ కేంద్రం ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. సొసైటీ సెక్రటరీ హన్మాండ్లు మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించబడుతుందని తెలిపారు. సొసైటీ సిబ్బంది రమేష్, సాయిలు రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని చెప్పారు.




కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గైని రాములు, స్వప్న, సురేందర్, గంగమణి, నాగయ్య, బాలయ్య, గంగారం, జక్కపురం అంబయ్య, రవి, విట్టల్ రావ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు మల్లేశం, మేకల వెంకట్, మార్గం రమేష్, మార్గం రాములు, మార్గం విట్టల్, మార్గం అంజయ్య, గైని రాములు, నడిమింటి సాయిగొండ, నడిమింటి సతీష్, గైని గంగారం తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో గ్రామ రైతులకు తమ పంటలను సులభంగా విక్రయించుకునే అవకాశం లభించిందని, రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామంలో ఈ కేంద్రం ద్వారా రైతులకు మరింత సౌలభ్యం కలగనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**91 మందిపై కోర్టు శిక్షలు మొత్తం ?1,13,600/- జరిమానా విధింపు**
**11 మందికి జైలు శిక్షలు విధింపు**
**మద్యం మత్తులో డ్రైవింగ్‌పై జిల్లా పోలీసుల కఠిన చర్యలు**
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ప్రజల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 91 కేసులు నమోదు కాగా, మొత్తం ?1,13,600/- జరిమానా విధించబడింది. అదనంగా 11 మందికి జైలు శిక్షలు విధించగా, అందులో ఏడుగురికి ఒక రోజు, ఇద్దరికీ రెండు రోజుల పాటు, మరో ఇద్దరికీ మూడు రోజుల పాటు జైలు శిక్షలు విధించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, "ప్రతిరోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ కుటుంబ సభ్యులు చెప్పే 'జాగ్రత్తగా వెళ్లండి' అనే మాటలో మీపై ఉన్న ప్రేమ, మీరు క్షేమంగా తిరిగి రావాలనే ఆశ దాగి ఉంటుంది. అయితే రోడ్డుపై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ కుటుంబాన్ని జీవితాంతం విషాదంలోకి నెట్టివేస్తుంది. రోడ్డు ప్రమాదం అనేది కేవలం ఒక సంఘటన కాదు... అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, ఒక చిన్నారి జీవితాంతం మిగిలే బాధ. క్షణిక ఆనందం కోసం మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దు" అని తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని, ఇది వ్యక్తిగత భవిష్యత్తు మరియు కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.



# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు

ఏవో భాను శ్రీ

**రామారెడ్డి మే 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతుల తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో భాను శ్రీ మాట్లాడుతూ..! నేల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన,సమతుల్య ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం,పంట రుణాలు,వ్యవసాయ యాంత్రీకరణ, రైతులు ఎప్పటికప్పుడు పంట మార్పిడి చేయడం వలన అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని ముఖ్యంగా రైతులు అధిక దిగుబడి వచ్చే పంటల ఎంపికను అదేవిధంగా యాజమాన్య సస్య సంరక్షణ పద్ధతులను అలవర్చుకోవడం మంచిదని తెలిపారు. ఏఈఓ రాకేష్ మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది.పంట కోతలు అనంతరం రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని పలు సూచనలు చేయడం జరిగింది.యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా వాడకాన్ని పెంచాలని సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హన్మయోల్ల నవీన్,ఇస్సన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రేటరి రంగు రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ అమ్ముల పశుపతి,మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావూఫ్,రైతులు పాల్గొన్నారు.





# ఇస్రోజీవాడి రైతు వేదికలో రైతు వారోత్సవాలు

**రైతు సంక్షేమం వ్యవసాయాభివృద్ధి దిశగా ప్రభుత్వం మరో ముందడుగు**

**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి**
ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇస్రోజీవాడి రైతు వేదికలో ఘనంగా రైతు వారోత్సవాలు శాస్త్రీయ సాగు పద్ధతులు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై రైతులకు సమగ్ర అవగాహన వ్యవసాయ రంగంలో మార్పులకు నాంది పలికిన అవగాహన సదస్సు -- పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు కామారెడ్డి, మండలం ఇస్రోజీవాడి తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయరంగ ప్రగతి, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం ఇస్రోజీవాడి గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో "రైతు వారోత్సవాల కార్యక్రమం" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఇస్రోజీవాడి గ్రామంతో పాటు పరిసర గ్రామాల రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామ ప్రజలు విశేషంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతాంగం అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ అధికారులు రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై సమగ్ర అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న వ్యవసాయ వ్యయాలు, తగ్గుతున్న దిగుబడులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాల్సిన అవసరాన్ని వివరించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షల ప్రాముఖ్యత, సమతుల ఎరువుల వినియోగం, సేంద్రియ--సహజ వ్యవసాయ విధానాలు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంట రుణాల సద్వినియోగం, వ్యవసాయ యాంత్రీకరణ, పంటల మార్పిడి పద్ధతులు, నీటి సంరక్షణ, పురుగు మరియు వ్యాధి నియంత్రణలో శాస్త్రీయ పద్ధతులు వంటి అనేక అంశాలపై విస్తృతంగా వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం రైతు భవిష్యత్తుకు పునాది వంటిదని, భూసార పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా ఎరువులు వాడితే దిగుబడి పెరుగుతుందని సూచించారు. అదేవిధంగా యాంత్రీకరణ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పనులు పూర్తి చేసి, వ్యవసాయ వ్యయాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. సహజ వ్యవసాయం, సేంద్రియ సాగు విధానాల వల్ల భూమి సారవంతం పెరగడమే కాకుండా, పంట నాణ్యత మెరుగవుతుందని అధికారులు తెలిపారు. మార్కెట్‌లో అధిక ధరలు పొందేందుకు నాణ్యమైన ఉత్పత్తి చేయాల్సిన అవసరాన్ని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇటువంటి రైతు అవగాహన కార్యక్రమాలు తమకు ఎంతో మేలు చేస్తున్నాయని, వ్యవసాయ శాఖ అందిస్తున్న సూచనలు తమ సాగు విధానాల్లో మార్పులు తీసుకురావడానికి ఉపయోగపడతాయని తెలిపారు. శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం అవుతామని అభిప్రాయపడ్డారు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతికత వినియోగం పెరిగితే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, సొసైటీ డైరెక్టర్ పోచయ్య, ఏఈఓ దేవేంద్ర, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## ఉదయాన్నే ఉపాధి హామీ పనులు చేపట్టాలి

ఎంపీడీవో ప్రవీణ్ కుమార్




**నాగిరెడ్డిపేట్,మే4(ప్రజాజ్యోతి);** ఉపాధి హామీ కూలీలు వేసేవి కాలంలో వడదెబ్బ సోకకుండా ఉదయాన్నే ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ సూచించారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎండలను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే ఉపాది పనులు చేపట్టాలని,ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సూర్యోదయం వరకు ఉపాది పనులు ప్రారంభించి ఎండ వేడిమి కన్నా ముందే ఇళ్లు చేరుకోవాలని సూచించారు. నీరు ఎక్కువగా తాగుతూ ఉండాలని సూచించారు. కూలీ కన్నా ఆరోగ్యం ముఖ్యమన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే వివిధ పనులు కొలతల ప్రకారంచేపడితే గిట్టుబాటు కూలివస్తుందన్నారు.ఉపాధి పని ప్రదేశంలో కూలీలకు ఏర్పాటు చేయాల్సిన వసతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గులపల్లి లక్ష్మీనారాయణ, పంచాయతి కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## పలు రాష్ట్రాల్లో బిజెపి గెలుపుపై పార్టీ శ్రేణులు సంబరాలు



**మాచారెడ్డి మే 04. (ప్రజాజ్యోతి)**
సోమవారం విడుదలైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ విజయదుందుబి మోగించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాచారెడ్డి శాఖ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు భూస సురేష్, రాష్ట్ర కిషన్ మోర్చా కార్యదర్శి పొన్నాల వెంక రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ అధ్యక్షులు బూతు దక్షిణం పాల్గొనడం జరిగింది.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్.



**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడతాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కృషితో తాగిన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు పల్లె రమేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తయ్య గారి గోపాల్ రెడ్డి,చాకలి గంగయ్య, పెరుమళ్ళ నరసింహులు, అన్నం వెంకట్ గౌడ్, కొంపల్ల జ్యోతి,గోదిరి నరసింహులు, సీఎం రాజిరెడ్డి బట్ట లక్ష్మి నర్సు( లడ్డు) మల్లెపూల శ్రీకాంత్ గౌడ్, సబ్బని వరలక్ష్మి,మాక్యల భూమవ్వ,వడ్ల భాస్కర్, జనపాల సురేష్, కర్రోల శంకర్ గౌడ్, కామారెడ్డి రాజిరెడ్డి వడ్ల శ్రీశైలం, చెన్నయ్య సార్, సాకలి బిక్షపతి, పొన్నాల మల్లయ్య, దేవోల్లా లక్ష్మణ్, గుండారం సత్యం అంబల్ల నాగరాజ్, డి. రాములు కొనల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోళ్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)**
అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని డివిజన్‌ల వారీగా వరి కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, పిట్లం, నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అకాల వర్షాల దృష్ట్యా పీపీసీల నుండి వరిని వెంటనే తరలించాలని, తార్పాలిన్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఆర్డీఓ బాన్సువాడ, సంబంధిత ఎంపీడీఓలు, సివిల్ సప్లై అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, గాంధారి, లింగంపేట్, తాడ్వాయి, సదాశివనగర్, నాగిరెడ్డిపేట మండలాల్లో వరి నిల్వలు తడవకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, వరిని సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతుల ప్రయోజనాలను కాపాడేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



## గాంధారి కేటీఎస్ ఆధ్వర్యంలో టాపర్లకు ఘన సన్మానం

పాల్గొన్న ఎం ఈ ఓ శ్రీహరి, స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక -సంజీవ్ యాదవ్




**గాంధారి, మే 04 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో కేటీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో టాపర్ల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీహరి, స్థానిక సర్పంచ్ మమ్మయి రేణుక--సంజీవ్ యాదవ్, కేటీఎస్ స్కూల్ డైరెక్టర్లు పరశురామ్, హరి, సూరత్ రామ్, విజయ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.మండల టాపర్‌గా నిలిచిన కె. రఘుచంద్రకు రూ.20,000 నగదు బహుమతి అందజేయగా, రెండవ స్థానం సాధించిన డి. రస్మితకు రూ.5,000 ప్రోత్సాహక నగదు అందించారు. ఈ బహుమతులను కేటీఎస్ యాజమాన్యం అందించింది.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలను మరింత ప్రేరణగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు.సర్పంచ్ మమ్మయి రేణుక--సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి సారించి గాంధారి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పిస్కాల్ గుట్ట బంగారువాడి చెరువులో పూడిక పనులకు శ్రీకారం



**గాంధారి, మే 04 (ఆంధ్రజ్యోతి):** గాంధారి మండలం పిస్కాల్ గుట్ట తాండ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద బంగారువాడి చెరువులో పూడిక తీయడం పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ బాదవత్ రేన బాయి--రాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాందాస్, వార్డ్ సభ్యులు బాదవత్ ప్రకాష్, కోమణి భవసింగ్, బులి జగన్, టీఏ నరేష్, జీపీ సెక్రటరీ జ్యోతి శ్రీతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.చెరువుల పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, భూగర్భ జలాల స్థాయి మెరుగుపడటంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు.

## బీజేపీ ఘన విజయం.

ఇస్రోజీవాడి గ్రామంలో అట్టహాసంగా విజయోత్సవాలు
బాణాసంచా, మిఠాయిల పంపిణీతో పండుగ వాతావరణం



**కామారెడ్డి రూరల్, మే 4 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా విజయోత్సవాలు నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, పార్టీ జెండాలతో ర్యాలీలు నిర్వహిస్తూ బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ గ్రామ అధ్యక్షుడు మహిపాల్ పర్సా మాట్లాడుతూ పార్టీ విజయం దేశ ప్రజలు అభివృద్ధి, సుస్థిర పాలనకు ఇచ్చిన మద్దతుకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ యువజన అధ్యక్షుడు రవికుమార్ చెట్కూరి మాట్లాడుతూ యువత దేశాభివృద్ధి కోసం బీజేపీకి అండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ప్రశాంత్ చెట్కూరి, మల్లి గంగయ్యతో పాటు గ్రామ బీజేపీ నాయకులు రాజలింగం,శేకర్, రవివర్మ, చక్రధర్,మహిపాల్.ఎప్ప, రాజు.ాకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ విజయోత్సవాలతో ఇస్రోజీవాడి గ్రామం మొత్తం కాషాయమయం అయి, గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి

## ట్రాక్టర్ బోల్తా.వ్యక్తి కి తీవ్ర గాయాలు





**గాంధారి, మే 04 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం పోతంగల్ కలాన్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ (50) ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం ఆయన ట్రాక్టర్‌పై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రహదారి పక్కనున్న గుంతలో పడింది.ఈ ప్రమాదంలో రాజ్ మహమ్మద్ ఎడమ కాలు మూడు నుండి నాలుగు చోట్ల విరిగినట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అత్యవసర సిబ్బంది బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు.అనంతరం ఈఎంటీ కమలాకర్, పైలట్ నరేష్ సహకారంతో బాధితుడిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**
**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**

**ములుగు :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాహశీల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## పంటలను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో



**దండేపల్లి :** ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమాషా చేస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపల్లి విజిత్ రావు మండిపడ్డారు. ఎలాంటి తరుగు షరతులు లేకుండా రైతులు పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటలను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధాన్యానికి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బస్తాకు 3 కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంట అయిన తర్వాత తరలించడానికి బ్యాగుకు రూ. రెండు చొప్పున ఇవ్వాలని లారీ యజమానులు అడుగుతున్నారని అన్నారు. మొక్కజొన్న పంటను ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, 40 క్వింటాల్ల వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించడంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరిస్తానని, రైతులు నష్టపోకుండా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడం బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన విరమించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ అక్కల రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కొత్తదాంరాజ్‌పల్లిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి నెల వేతనం అందజేత



**మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజ్పల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివిన పోలాస ధరణి అనే విద్యార్థినికి ఇటీవల విడుదలైన ఫలితాల్లో పాఠశాల టాపర్ గా నిలిచింది. కాగా ఆమెకు స్థానిక గ్రామసర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి తనకు వచ్చే నెల వేతనాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యా రంగం అభివృద్ధికి తన వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, నాయకులు బద్దం నర్సారెడ్డి, సుధాకర్ రెడ్డి, మామిడి రాజశేఖర రెడ్డి, నిగ రవి, ఎగ్యారపు రాకేష్, బద్దం వెంకట్, సురకంటి సంతోష్, గంగారాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముల్కనూరులో సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన



**చిగురుమామిడి :** పంటల మార్పిడీ, సేంద్రియ సాగు విధానాలపై మండలంలోని ముల్కనూర్ గ్రామపంచాయతీ ఆవరణలో జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు వివిధ పంటల సాగు పద్ధతులు, నేల ఆరోగ్యం, సేంద్రియ ఎరువుల వినియోగం పలు అంశాలపై సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి అవగాహన నిర్వహించారు. రైతులు నిరంతరం ఒకే పంట వేయడం వల్ల భూమిలో భూసారం పోషకాలు తగ్గిపోతాయని, పంట మార్పిడీ ద్వారా లోటును భర్తీ చేయవచ్చన్నారు.తెలంగాణ వార్తలు పంట ఎంపికలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని, సంబంధిత ఏఈఓల సూచనలు పాటించాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు, యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలను పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, విత్తన ధ్రువీకరణ అధికారి నవీన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్,

## పలు రాష్ట్రాల్లో కమలం గెలుపుపై పార్టీ శ్రేణులు సంబరాలు



**సదాశివనగర్, మే 04 (ప్రజాజ్యోతి)**
సోమవారం విడుదలైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించి సమరం మోగించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మర్కల్ శాఖ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు గొల్ల ప్రవీణ్ యాదవ్. అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెద్ద చెరువులో పూడికతీత పనులు ప్రారంభం


పనులు ప్రారంభించిన సర్పంచ్ గౌడేల్లి గంగాధర్



సదాశివనగర్, మే 04 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలం మోడేగం గ్రామంలో గ్రామ పెద్ద చెరువు లో పూడికతీత పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గౌడెల్లి గంగాధర్.
సర్పంచ్ మాట్లాడుతూ చెరువులో పూడిక తీయడం వల్ల చెరువు పక్క ఉన్న బోరు బావులలో నీటి నిలువ పెరిగి వ్యవసాయ రైతులకు సమృద్ధిగా నీరు రెండు పంటలకు అందుతుంది కూలీలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. పూడికతీత పనులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు ఉపాధి కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఒకరి ఆత్మహత్య

**సదాశివనగర్, మే 04 (ప్రజాజ్యోతి)**



కుటుంబ సమస్యలు మరియు అనారోగ్య సమస్యల కారణంగా మానసిక ఆందోళనతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సదాశివనగర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం సదాశివ నగర్ మండల కేంద్రానికి చెందిన కాల్రం సతీష్. 38 సంవత్సరాలు కూలి పని గత కొంతకాలంగా కుటుంబ సమస్యలు మరియు ఆరోగ్య సమస్యల కారణంగా మానసిక అందుకు గురవుతూ ఉండేవాడు వారి ఇద్దరు పిల్లలు చిన్న వయసులోని మరణించడం వల్ల అతను తీవ్ర నిరాశకు పోతున్నాడు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చికిత్సను కూడా కొనసాగించలేకపోయాడు తేదీ 03-05-2026 ఆదివారం సాయంత్రం సుమారు ఏడు గంటలకు ఇంట్లో బెడ్ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కు గుడ్డతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించగా వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు నిన్న రాత్రి 10:15 గంటలకు మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సమస్యలు ఆర్థిక ఇబ్బందులు మరియు మానసిక అందువలన కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ ఘటనలో ఎవరిపై అనుమానం లేదని ఫిర్యాదు గారు ఆయన భార్య రోజా 27 సంవత్సరాలు బీడీ కార్మికురాలు తెలిపారు. ఈ మేరకు సదాశివనగర్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రైతు వారోత్సవం ఘనంగా నిర్వహణ



ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక వ్యవసాయ శాఖ - రైతు వేదిక స్థాయి నిర్వహణ

**సదాశివనగర్, మే 04 (ప్రజాజ్యోతి)**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, సదాశివనగర్ మండల కేంద్రంలో సదాశివనగర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, ధర్మారావుపేట్, పద్మాజి వాడి, లింగంపల్లి, ఉత్తనూర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా రైతులు పండించే పంటలు వాడే ఎరువులు పంటకు ముందు దూకి దున్నే విధానం ఎరువులు వాడే పద్ధతి పై వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్లు పాలకవర్గ సభ్యులు రైతులు ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
.

## బిజినెస్

### రూ. 656 కోట్లను దాటిన 'డీమార్ట్' లాభం




**న్యూఢిల్లీ:** రిటైల్ రంగ దిగ్గజం ఎవెన్యూ సూపర్‌మార్ట్స్(డీమార్ట్) గత ఆర్థిక సంవత్సరం(2025--26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి--మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 19 శాతం ఎగసి రూ. 656 కోట్లను అధిగమించింది. 2024--25 ఇదే కాలంలో రూ. 551 కోట్లు మాత్రమే ఆర్జించింది. ఆదాయం సైతం 19 శాతం బలపడి రూ. 17,684 కోట్లకు చేరాయి. అంతక్రితం క్యూ4లో రూ. 14,872 కోట్ల అమ్మకాలు సాధించింది. మొత్తం వ్యయాలు 19 శాతం పెరిగి రూ. 16,798 కోట్లను తాకాయి. నికర లాభ మార్జిన్లు నిలకడను చూపుతూ 3.7 శాతంగా నమోదయ్యాయి. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి డీమార్ట్ స్టోర్ల దిగ్గజం నికర లాభం 10 శాతం వృద్ధితో రూ. 2,970 కోట్లయ్యింది. మొత్తం కన్సాలిడేటెడ్ ఆదాయం 16 శాతం పుంజుకుని రూ. 68,895 కోట్లను తాకింది. క్యూ4లో ప్రారంభించిన 58 కొత్త స్టోర్లతో కలిపి వీటి సంఖ్య 500 మైలురాయికి చేరినట్లు కంపెనీ వెల్లడించింది.

### సరైన ప్రశ్నలు అడగండి.. రాత్రికి రాత్రే యాప్ రెడీ





సాఫ్ట్‌వేర్ అభివృద్ధి అంటేనే ఒకప్పుడు కంప్యూటర్ సైన్స్ ఇంజినీర్లు, వేల గంటల శ్రమ, సంక్లిష్టమైన కోడింగ్‌తో కూడిన సుదీర్ఘ ప్రక్రియ. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. సరైన ప్రశ్న అడగడం తెలిస్తే చాలు సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా అద్భుతాలు సృష్టించవచ్చని తాజాగా జరిగిన ఒక ఉదంతం నిరూపించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్ తయారీ రంగాన్ని ఎలా మారుస్తుందో చెప్పే ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

**రాత్రికి రాత్రే ఫంక్షనల్ యాప్**

ప్రముఖ వ్యవస్థాపకుడు సందీప్ మాల్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా పంచుకున్న ఒక పోస్ట్ టెక్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అందులోని వివరాల ప్రకారం.. తన కుమారుడు అసలు ప్రోగ్రామింగ్ నేపథ్యమే లేని మార్కెటింగ్ గ్రాడ్యుయేట్ 'క్లాడ్' అనే ఏఐ సాధనాన్ని ఉపయోగించి కేవలం ఒక్క రాత్రిలో పూర్తి స్థాయి వెండర్ మేనేజ్‌మెంట్ యాప్‌ను రూపొందించాడని ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లో కెపాసిటీ ట్రాకింగ్, క్వాలిటీ మానిటరింగ్, వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ వంటి కీలక ఫీచర్లు ఉన్నాయని, ఒక ప్రొఫెషనల్ యాప్‌కు ఉండాల్సిన అన్ని అర్హతలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. సాంప్రదాయకంగా సాఫ్ట్‌వేర్ తయారీలో ప్రోగ్రామింగ్ భాషల వాక్యనిర్మాణం (సింట్యాక్స్) తెలుసుకోవడం అత్యంత కీలకం. అయితే, ఈ ఘటన తర్వాత జరుగుతున్న చర్చలో నెటిజన్లు ఆసక్తికరమైన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఏఐ యుగంలో కోడింగ్ నేర్చుకోవడం కంటే, సమస్యను ఎలా ఫ్రేమ్ చేయాలి? ఏ ప్రశ్న అడిగితే సరైన పరిష్కారం వస్తుంది? అనే జడ్జిమెంట్ (నిర్ణయాత్మక సామర్థ్యం)కు ప్రాధాన్యత పెరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకప్పుడు ఒక సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మొదలుపెట్టాలంటే టీమ్, భారీ పెట్టుబడి అవసరమయ్యేవి. ఇప్పుడు ఆ ప్రవేశ అడ్డంకులు కనుమరుగవుతున్నాయి.

# టీడీఎస్, టీసీఎస్‌లో మారిన రూల్స్

**ఎన్నారైలు, విద్యార్థులు, పర్యాటకులు మదుపర్లు తెలుసుకోవాల్సింది ఇవే..**




ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) మొదలు (ఈ ఏడాది ఏప్రిల్ 1) ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్), ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) నిబంధనల్లో కొత్త మార్పులు వచ్చాయి. పన్ను ప్రక్రియల క్రమబద్ధీకరణ, తప్పులు-లోపాలను సరిదిద్దడమే లక్ష్యంగా ఈ సవరణల్ని చేశారు. టీసీఎస్ రేట్ల తగ్గింపు, ఎన్నారైల కోసం సరళతర ఆస్తి లావాదేవీలు, ట్యాక్స్‌పేయర్స్ పేపర్ వర్క్‌ను కుదించడానికి యూనిఫైడ్ టీడీఎస్ డిక్లరేషన్ ఫారం పరిచయమయ్యాయి. విదేశీ రెమిటెన్స్‌లు, ఆస్తి లావాదేవీలు, పెట్టుబడి ఆదాయం సహా అనేక రకాల ఆర్థిక లావాదేవీలను ఈ సంస్కరణలు ప్రభావితం చేయనున్నాయి. మరి పన్ను చెల్లింపుదారులు, ముఖ్యంగా ఎన్నారైలు, మదుపర్లు, విదేశాల్లో చదువుకొనే భారతీయ విద్యార్థులు, విదేశీ పర్యటనలకు వెళ్లేవారు తెలుసుకోవాల్సిందే ఏమిటో చూద్దాం..

**రెమిటెన్స్‌లు, ప్రయాణ ఖర్చులపై..**

ఏప్రిల్ 1 నుంచి విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ 2 శాతంగానే ఉంటుంది. ఇంతకుముందు రూ.10 లక్షల వరకున్న ప్యాకేజీలపై 5 శాతం, ఆపై 20 శాతంగా పన్ను నిర్మాణం ఉండేది. అలాగే విద్య, వైద్య విదేశీ రెమిటెన్స్‌లపై టీసీఎస్ రేటు 5 శాతం నుంచి 2 శాతానికి దిగింది. మునుపు రూ.10 లక్షలకుపైగా ఉంటే 5 శాతం టీసీఎస్ వర్తించేది. ఈ మార్పుల్ని ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు.

**సులువుగా ఎన్నారైలతో లావాదేవీలు**

ప్రవాస భారతీయుల (ఎన్నారైలు) నుంచి ఆస్తి కొనుగోలు చేసే భారతీయులకూ ఊరట దక్కనున్నది. ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి కొనుగోలుదారులకు ట్యాక్స్ డిడక్షన్ అకౌంట్ నెంబర్ (ట్యాన్)తో అవసరం లేదు. టీడీఎస్‌కు కొనుగోలుదారుల పర్మనెంట్ అకౌంట్ నెంబర్ (పాన్) చాలు. దీంతో ఎన్నారైలకు చెందిన ఆస్తుల కొనుగోలు లావాదేవీలు మరింత సులువుగా, వేగంగా జరుగడానికి మార్గం సుగమం కానున్నది.

**చిన్న మదుపర్ల కోసం..**

రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సింగిల్ టీడీఎస్ నాన్-డిడక్షన్ డిక్లరేషన్ ఫారం పరిచయమైంది. దీంతో ఇక పేపర్ వర్క్ బాగా తగ్గడమేగాక, సమయం ఆదా అవుతుందన్న అంచనాలున్నాయి. 15జీ, 15హెచ్ ఫారాల స్థానంలో ఒకే ఒక యూనిఫైడ్ ఫారం 121ను తెచ్చారు. పన్నుసహిత ఆదాయం తక్కువగా ఉన్న వ్యక్తులు, వృద్ధులు.. అనవసరమైన టీడీఎస్ డిడక్షన్ల నుంచి తప్పించుకోవడానికి ఈ 15జీ, 15హెచ్ ఫారాలను వినియోగించేవారు. ఇప్పుడు ఫారం 121తో ఆ రెండింటి పనీ తీరిపోతుంది.

# డిగ్రీ ఉంటే సరిపోదు.. స్కిల్ ఉంటేనే జాబ్



**ముంబై:** నేటి తరం విద్యార్థుల వేతన అంచనాలకు, మార్కెట్లోని వాస్తవ పరిస్థితులకు మధ్య భారీ వ్యత్యాసం నెలకొంది. పట్టభద్రులవుతున్న విద్యార్థుల్లో దాదాపు 73 శాతం మంది రూ.5 లక్షలకు మించి వార్షిక వేతనాన్ని (ఎల్‌పీఏ) ఆశిస్తుండగా.. కేవలం 40 శాతం మంది మాత్రమే ఆ లక్ష్యాన్ని సాధిస్తున్నారని 'అన్‌స్టాప్ టాలెంట్ రిపోర్ట్ 2026' వెల్లడించింది. దేశవ్యాప్తంగా 37 వేలకు పైగా విద్యార్థులు, 500 మందికి పైగా హెచ్‌ఆర్ ప్రతినిధుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. డిగ్రీ 'ప్రీమియం' కనుమరుగు: ఒకప్పుడు పెద్ద కోర్సులు చదివిన వారికి మాత్రమే దక్కే 'అదనపు వేతన ప్రాధాన్యం' క్రమంగా తగ్గుతోంది. ఎంబీఏ పూర్తి చేసిన వారిలో 30 శాతం మంది రూ. 10 లక్షల కంటే తక్కువ వార్షిక వేతనం పొందుతుండగా, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో 39 శాతం మంది రూ. 7 లక్షల లోపు వేతనాలకే పరిమితమవుతున్నారు. దీనిని బట్టి వివిధ కోర్సుల మధ్య ఉన్న 'వేతన అంతరం' తగ్గుముఖం పడుతోందని స్పష్టమవుతోంది. విద్యార్థుల ఆలోచనా ధోరణిలో మార్పు: పెరుగుతున్న పోటీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు సైతం వాస్తవిక దృక్పథంతో ఆలోచిస్తున్నారు. మెరుగైన అభ్యాస అవకాశాలు, కెరీర్ వృద్ధి ఉంటే 90 శాతం మందికి పైగా విద్యార్థులు తక్కువ జీతానికైనా పనిచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అలాగే 82 శాతం మంది విద్యార్థులు తక్షణ ఆర్థిక స్థిరత్వం కోసం అదనపు ప్రయోజనాల (పెర్క్స్) కంటే చేతికి వచ్చే జీతానికే (ఇన్--హ్యాండ్ శాలరీ) ప్రాధాన్యత ఇస్తున్నారు. నైపుణ్యమే అసలైన 'గేట్‌కీపర్': ప్రస్తుత పోటీ ప్రపంచంలో నియామక ప్రమాణాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు కేవలం డిగ్రీ సర్టిఫికేట్లు చూసి ఉద్యోగాలిచ్చిన కంపెనీలు, ఇప్పుడు అభ్యర్థుల్లోని నైపుణ్యాలు (స్కిల్స్), కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాన్నే ప్రాతిపదికగా తీసుకుంటున్నాయి. సుమారు 64 శాతం మంది హెచ్‌ఆర్ ప్రతినిధులు ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలపై పట్టున్న వారినే 'ప్రీమియం టాలెంట్'గా గుర్తిస్తున్నారు. భవిష్యత్తులో ప్రాబ్లమ్ సాల్వింగ్ (49%), ఏఐ పరిజ్ఞానం (39%), ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (30%) వంటి సామర్థ్యాలు ఉన్నవారికే అత్యధిక డిమాండ్ ఉంటుందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. ఎంపిక ప్రమాణాలు మారాయి: భారత ఉద్యోగ విపణిలో అవకాశాలు తగ్గలేదు, కానీ ఒక నిర్మాణాత్మక మార్పు జరుగుతోంది. నైపుణ్యం, ఏఐ పరిజ్ఞానం ఉన్నవారికి మాత్రమే అవకాశాలు దక్కుతున్నాయి. బలమైన పునాదులతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు, ఏఐ ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులే ఈ పోటీలో నిలబడతారు" అని అన్‌స్టాప్ వ్యవస్థాపకుడు, సీఈఓ అంకిత్ అగర్వాల్ విశ్లేషించారు.

# లీగ్ దశ ముగుస్తున్నా ధోనీ జాడేది..
# చెన్నై ఎదురుచూపులు ఫలించేనా..!



ఐపీఎల్ ప్రతి సీజన్‌లో అభిమానులకు పిచ్చెక్కించే ఎంఎస్ ధోనీ పంతొమ్మిదో సీజన్‌లో ఇంకా అడుగే పెట్టలేదు. లీగ్ దశ ముగింపు దశకు చేరుకున్నా తాలా ఆటను ఫ్యాన్స్ మిస్సవుతున్నారు. ఆరంభ సీజన్ నుంచి వికెట్ల వెనకాల కుర్రాడిలా కదులుతూ.. ఫినిషర్‌గా సీఎస్కే విజయాల్లో కీలకమైన ధోనీ 19వ ఎడిషన్‌లో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ఇదుగో వస్తుండు.. అదుగో వస్తుండు అనే మాటలు వినిపిస్తున్నా.. ఈ మాజీ కెప్టెన్ ఎంట్రీపై సీఎస్కే యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ పంతొమ్మిదో సీజన్‌లో ఆడడంపై నెలకొన్ని అనిశ్చితికి తెరపడడం లేదు. మొన్నటికి మొన్న జట్టుతో పాటు హైదరాబాద్ వచ్చినా అతడు ఆడలేదు. రెండు రోజుల క్రితం ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో రోహిత్ శర్మను కలిసిన ధోనీ.. తుది జట్టులో ఉంటాడని అందరూ అనుకున్నారు. కానీ, ఆశ్చర్యంగా.. ఎల్ క్లాసికో మ్యాచ్‌కు ధోనీ, హిట్‌మ్యాన్ వరసగా రెండోసారి దూరమయ్యారు. మే 5న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ కోసం జట్టంతా ఢిల్లీ వెళ్లగా ధోనీ చెన్నైలోనే ఉండిపోవడం అతడి రాక మరింత ఆలస్యం కానుందనే వార్తలకు బలం చేకూర్చుతోంది.

**వయసూ కారణమే..!**

పంతొమ్మిదో సీజన్ ముందు గాయపడిన ధోనీ.. కాలి పిక్క గాయం నుంచి కోలుకుంటున్నాడు. పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించకపోవడంతోనే ఐపీఎల్ ఆడడం లేదని సమాచారం. వయసు 44 ఏళ్లు కావడంతో ధోనీ ఫిట్‌గా మారేందుకు మరికొంత సమయం పట్టనుంది. దాంతో.. చెన్నైలోనే తాలా పునరావాస కేంద్రంలో ఫిట్‌నెస్ మెరుగుపరుచుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో.. ధోనీ ఏదో ఒక దశలో అందుబాటులో ఉంటాడు అని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. పెద్దన్నలాంటి మహీ భాయ్ గైర్హాజరీలో రుతురాజ్ గైక్వాడ్ ఆరంభంలో తడబడినా ఎట్టకేలకు ట్రాక్‌లో పడ్డాడు. ఓపెనర్ శాంసన్.. మిడిలార్డర్‌లో ఉర్విల్, కార్తిక్ శర్మ.. పేసర్ అన్షుల్ కంబోజ్‌లు రాణిస్తుండగా చెన్నై నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.

### స్వదేశానికి ఆర్సీబీ ఓపెనర్.. కోహ్లీ జోడీ అతడేనా..!

పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ) కీలక బ్యాటర్ సేవల్ని కోల్పోయింది. ధనాధన్ ఆటతో శుభారంభాలు ఇచ్చే ఓపెనర్ ఫిల్ సాల్ట్ అనూహ్యంగా స్వదేశానికి పయనమయ్యాడు. వరసగా మూడు మ్యాచ్‌లకు దూరమైన సాల్ట్ గాయంతో బాధ పడుతుండడమే అందుకు కారణం. మెరుగైన చికిత్స కోసం ఈ డాషింగ్ బ్యాటర్ ఇంగ్లండ్‌కు వెళ్లాడు. దాంతో.. అతడు తిరిగి ఎప్పుడు ఆర్సీబీ స్క్వాడ్‌లో కలుస్తాడు? అనేది తెలియడం లేదు. టాపార్డర్‌లో దంచికొడుతూ ఆర్సీబీ విజయాల్లో కీలకమైన ఫిల్ సాల్ట్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. వేలి గాయంతో బాధ పడుతున్న సాల్ట్ స్వదేశం వెళ్లాడు. అక్కడ స్కానింగ్ పరీక్షలు చేయించుకొని కోలుకున్నాక తిరిగొచ్చే అవకాశముంది. ఏప్రిల్ 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ అనంతరం సాల్ట్ మైదానంలోకి దిగలేదు. దాంతో.. సాల్ట్‌కు ఏమైంది? అని అభిమానులు ఆందోళన చెందారు. వారు భయపడినట్టే ఈ విధ్వంసక ప్లేయర్ సీజన్ మధ్యలోనే స్వదేశం బాట పట్టాడు.



**ఓపెనర్‌గా బెథెల్**

సాల్ట్ గైర్హాజరీలో విరాట్ కోహ్లీ జతగా కుర్రాడు జాకబ్ బెథెల్ ఇన్నింగ్స్ ఆరంభించడం ఖాయమైనట్టే. దూకుడైన ఆటతో ప్రత్యర్థి బౌలర్లను భయపెట్టే సాల్ట్ అందుబాటులో లేకపోవడంతో చురుకైన ఫీల్డర్‌ను కూడా బెంగళూరు కోల్పోయింది. 18వ సీజన్‌లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించిన సాల్ట్.. 19వ ఎడిషన్‌లోనూ దంచేశాడు. కేవలం ఆరు ఇన్నింగ్స్‌ల్లోనే 168.33 స్ట్రయిక్ రేటుతో 202 రన్స్ సాధించాడు. ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్న ఆర్సీబీ మే 7న లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢీ కొట్టనుంది.

## స్పోర్ట్స్

### షాక్‌లో ఆర్సీబీ.. 18 ఏళ్ల బంధానికి స్వస్తి!




ఐపీఎల్ 2026 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సూపర్ ఫామ్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు సీజన్‌లో 9 మ్యాచ్‌లాడిన ఆర్సీబీ ఆరు విజయాలు సాధించి 12 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈసారి సీజన్‌లో ఆర్సీబీ సక్సెస్ వెనుక చాలా మంది ఆటగాళ్ల కృషి దాగుంది. బ్యాటింగ్ విభాగంలో కోహ్లితో పాటు కెప్టెన్ పటీదార్, దేవదత్ పడిక్కల్, టిమ్ డేవిడ్‌లు అదరగొడుతుంటే, బౌలింగ్‌లో హాజిల్‌వుడ్, భువనేశ్వర్, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్యాలు స్థిరమైన ప్రదర్శన కొనసాగిస్తున్నారు. ఇక 19 ఏళ్లుగా ఒకే జట్టుకు ఆడుతున్న కింగ్ విరాట్ కోహ్లి ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. 9 మ్యాచ్‌ల్లో కోహ్లి 165.50 స్ట్రైక్‌రేట్‌తో 379 పరుగులు సాధించాడు. గతేడాది తొలిసారి చాంపియన్స్‌గా నిలిచిన ఆర్సీబీ వరుసగా ఈ సీజన్‌లోనూ కప్ సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే ఒక వార్త మాత్రం ఆర్సీబీని తెగ బాధపెట్టేస్తోంది. అదేంటంటే 18 ఏళ్ల పాటు ఆర్సీబీ ఫిజియోగా సేవలందించిన ఎవన్ స్పీచ్‌లీకి ఆర్సీబీ ఘనంగా ఫేర్‌వెల్ ఇచ్చింది. ఆర్సీబీ జట్టు వెనుక ఎవన్ స్పీచ్‌లీ పాత్ర మరువలేనిది. 2008 నుంచి 2025 సీజన్ వరకు ఎవన్ స్పీచ్‌లీ ఆర్సీబీకి ఫిజియోగా పనిచేశాడు. ఈ 18 ఏళ్లలో ఎంతో మంది ఆర్సీబీ ఆటగాళ్ల ఫిట్‌నెస్‌తో పాటు వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకునేందుకు ఎవన్ ఎంతో కృషి చేశారు. అయితే గత సీజన్ ముగిసిన అనంతరం ఎవన్ స్పీచ్‌లీ ఆర్సీబీ ఫిజియోగా రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎవన్ స్పీచ్‌లీకి 'ఒక అధ్యాయం ముగిసింది' (ఎండ్ ఆఫ్ ఎరా) పేరుతో ఫేర్‌వెల్ ఘనంగా నిర్వహించింది. దీనికి సంబంధించిన వీడియోనూ ఆర్సీబీ తమ 'ఎక్స్' వేదికగా షేర్ చేసుకుంది. ఫిజియోగా రిటైర్ అయిన తర్వాత స్వదేశంలో ఉండిపోయిన ఎవన్ స్పీచ్‌లీ ఈ ఫేర్‌వెల్ వేడుక కోసం బెంగళూరుకు రావడం విశేషం. కోహ్లి సహా ఆర్సీబీ ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ ఎవన్‌కు గార్డ్ ఆఫ్ హానర్‌తో గౌరవించారు. ' ఎండ్ ఆఫ్ ఎరా, ఎవన్ స్పీచ్‌లీ'. నీ లెగసీని ఆర్సీబీ ఎప్పటికీ గుర్తుం చుకుంటుంది. 18 ఏళ్లుగా ఎవన్ స్పీచ్‌లీ ఆర్సీబీకి హెడ్ ఫిజియోగా వ్యవహరించారు. అందుకే అతనికి ఘనంగా వీడ్కోలు పలుకుతున్నాం.' అని క్యాప్షన్ జత చేసింది.



# పనస పండు వీరికి యమడేంజర్

పనస పండు.. ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన ఫలం. రుచిలోనే కాదు, శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందించడంలోనూ పనసకు సాటిలేదు. ముఖ్యంగా పురుషులకు ఇది ఎంతో మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రీసెర్చ్ జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ టెక్నాలజీ అధ్యయనం ప్రకారం.. ఈ పండు అందరికీ సెట అవ్వదు.. కొన్ని సమస్యలు ఉన్నవారు వీటిని తినకూడదు. వేసవి వచ్చిందంటే మామిడి పండ్లతో పాటు మార్కెట్లో నోరూరించే మరో పండు పనస. ఆ సువాసన వింటేనే చాలు, తినని వారు కూడా ఒక్క ముక్కైనా రుచి చూడాలనుకుంటారు. రుచిలో తీయగా, గుజ్జు ఎంతో మృదువుగా ఉండే పనస పండులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఇది అందరికీ మేలు చేయదని, కొందరికి ఈ పండు విషంతో సమానమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంతకీ పనస పండును ఎవరు తినాలి..? ఎవరు దూరంగా ఉండాలి..? అనే విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. పనస పండులో నీటి శాతం, పీచు పదార్థం అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనిలోని విటమిన్లు, ఖనిజాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.ఇందులోని విటమిన్–సి ఇమ్యూనిటీని పెంచి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. పనస పండు పురుషులలో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని, అంగస్తంభన సమస్యలను తగ్గిస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు రాకుండా కాపాడుతాయి, జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి దోహదపడతాయి. రక్తహీనత సమస్యతో బాధపడేవారికి పనస ఒక మంచి ఔషధంలా పనిచేస్తుంది. రుచిగా ఉంది కదా అని అతిగా తింటే కొన్ని ఆరోగ్య సమస్యలు తప్పవని రీసెర్చ్ జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ టెక్నాలజీ వెల్లడించింది. మధుమేహ బాధితులు: పనస పండులో సహజ చక్కెర శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. అందుకే షుగర్ ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. జీర్ణ సమస్యలు ఉన్నవారు: పనస పండు తిన్న తర్వాత కొందరిలో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. గర్భిణీ స్త్రీలు: గర్భధారణ సమయంలో షుగర్ లెవల్స్ పెరిగే అవకాశం ఉన్నందున గర్భిణీలు పనస పండు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకే తీసుకోవడం ఉత్తమం. రక్తం గడ్డకట్టే సమస్యలు: బ్లడ్ కోగ్యులేషన్ సమస్య ఉన్నవారు పనస పండు తినకూడదు, ఇది ఆ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. పనస పండు కేవలం రుచికరమైన పండు మాత్రమే కాదు, అది ఒక ఔషధం కూడా. అయితే ఏదైనా అతిగా తింటే నష్టమే. ఆరోగ్యంగా ఉన్నవారు కూడా మితంగా తీసుకుంటేనే పనస ప్రయోజనాలను పూర్తిగా పొందగలరు. మీకు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటే నిపుణులను సంప్రదించిన తర్వాతే ఈ పండును మీ డైట్‌లో చేర్చుకోండి.

# బొప్పాయి గింజలు.. పోషకాల గని



ప్రకృతి మనకు ప్రసాదించిన పండ్లలో బొప్పాయికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు లభించే పండు ఏదైనా ఉందంటే అది బొప్పాయే. అయితే మనం పండును తిని, లోపల ఉండే నల్లటి గింజలను మాత్రం చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆ గింజలే సూపర్ ఫుడ్ అని మీకు తెలుసా? ప్రపంచవ్యాప్తంగా జరిగిన పలు ఆరోగ్య పరిశోధనల ప్రకారం, బొప్పాయి గింజలు అనేక మొండివ్యాధులను నయం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. జీర్ణక్రియ: బొప్పాయి గింజల్లో పాపైన్, ఖైమోపాపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తినే ఆహారంలోని ప్రోటీన్లను సులభంగా విచ్ఛిన్నం చేస్తాయి. తద్వారా జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. అంతేకాకుండా పేగుల్లో ఉండే హానికరమైన నులిపురుగులు, పరాన్నజీవులను చంపే గుణం వీటికి ఉంది. ఇందులో పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల ఆకలిని నియంత్రించి, బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఫలితాలను ఇస్తుంది. కాలేయానికి సంజీవని: నేటి కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల చాలామంది ఫ్యాటీ లివర్ లేదా లివర్ సిర్రోసిస్ బారిన పడుతున్నారు. బొప్పాయి గింజలు కాలేయాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ప్రతిరోజూ కొద్దిగా బొప్పాయి గింజల పొడిని నిమ్మరసంతో కలిపి తీసుకుంటే, కాలేయంలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోయి, దాని పనితీరు మెరుగుపడుతుంది. క్యాన్సర్: బొప్పాయి గింజల్లో ఉండే ఎసిటోజెనిన్ అనే సమ్మేళనం క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా అడ్డుకుంటుంది. ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్ల నివారణలో ఇవి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. శరీరంలోని వ్యర్థాలను వడపోసే కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే బొప్పాయి గింజలు మేలు చేస్తాయి. కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యల నుంచి రక్షించడమే కాకుండా ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి మూత్రపిండాల కణజాలాన్ని దృఢంగా మారుస్తాయి. అదేవిధంగా కీళ్ల నొప్పులు, వాపులు, ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడేవారికి బొప్పాయి గింజలు ఒక సహజ ఔషధం. వీటిలో ఉండే విటమిన్ సి, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ శరీరంలో కలిగే మంటను, నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. ఎలా వాడాలి: బొప్పాయి గింజలు కొద్దిగా చేదుగా, మిరియాల వంటి ఘాటును కలిగి ఉంటాయి.ఈ గింజలను ఎండబెట్టి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ పొడిని సలాడ్లు, స్మూతీలు లేదా సూప్‌లలో అర టీస్పూన్ చొప్పున కలుపుకోవచ్చు. నల్ల మిరియాలకు బదులుగా ఈ ఎండిన గింజలను గ్రైండ్ చేసి వంటల్లో వాడుకోవచ్చు. గింజల చేదును తగ్గించడానికి కొద్దిగా తేనెతో కలిపి నేరుగా కూడా తీసుకోవచ్చు.

# ఒక కిలోమీటర్ వాకింగ్ చేస్తే బాడీలో ఎంత కొవ్వు కరుగుతుందా?

మీరు బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే గంటల తరబడి శ్రమ పడనక్కర్లేదు. రోజుకు కేవలం ఒక కిలోమీటరు నడకతో మీ ఆరోగ్యాన్ని ఎలా మార్చుకోవచ్చో మీకు తెలుసా? ఒక కిలోమీటరు నడకలో ఎన్ని కేలరీలు కరుగుతాయి? ఇది నిజంగా బరువు తగ్గడానికి సహాయపడుతుందా? నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్ కోసం జిమ్‌లు, కఠినమైన డైట్‌లు అందరికీ సాధ్యం కాకపోవచ్చు. కానీ ఎటువంటి ఖర్చు లేకుండా అన్ని వయసుల వారు పాటించగలిగే అత్యంత సులభమైన వ్యాయామం నడక. రోజుకు కనీసం ఒక కిలోమీటరు నడవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.సాధారణంగా ఒక కిలోమీటరు నడవడం వల్ల 60 నుండి 100 కేలరీల వరకు శక్తి ఖర్చవుతుంది. అయితే ఈ కేలరీల ఖర్చు అనేది వ్యక్తి యొక్క బరువు, ఎత్తు మరియు నడిచే వేగంపై ఆధారపడి ఉంటుంది. మీరు ఎంత వేగంగా నడిస్తే, అంత ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. బరువు తగ్గాలనుకునే వారు సాధారణ నడక కంటే వేగంగా నడవటం మంచిది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ నడవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. నడక వల్ల శరీరంలో ఒత్తిడిని తగ్గించే హార్మోన్లు విడుదలవుతాయి. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి, డిప్రెషన్ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియ – బరువు: నడక వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడి మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా ఇది మెదడుకు విశ్రాంతినిచ్చి రాత్రిపూట గాఢ నిద్ర పట్టేలా చేస్తుంది. కేవలం నడకతోనే బరువు తగ్గడం సాధ్యం కానప్పటికీ, సరైన ఆహార నియమాలతో పాటు రోజువారీ నడకను కలిపితే శరీర బరువులో గణనీయమైన మార్పు కనిపిస్తుంది. ఒక కిలోమీటరు నడక అనేది వినడానికి చిన్నదిగా అనిపించినప్పటికీ, దీనిని ఒక అలవాటుగా మార్చుకుంటే నెల రోజుల్లో వేల సంఖ్యలో కేలరీలను ఖర్చు చేయవచ్చు. ఉదయం నిద్రలేవగానే నోటి రుచి మారడం వంటి సమస్యలు ఎదుర్కొనే వారు కూడా వారి దినచర్యలో నడకను చేర్చుకోవడం ద్వారా శరీర జీవక్రియలను క్రమబద్ధీకరించుకోవచ్చు. పెద్దగా శ్రమ పడకుండా ఆరోగ్యంగా ఉండాలనుకునే వారికి వాకింగ్ ఒక సంజీవని లాంటిది.




# మసాలా దినుసులు.. బంగారం ధర కంటే ఎక్కువట..!

దాదాపు ప్రతి ఇంటి వంట గదిలో మసాలా దినుసులు ఉంటాయి. ఇవి వంటల రుచిని పెంచడానికే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. అయితే ఇందులో కొన్ని మసాలా దినుసులకు బంగారంతో సమానమైన ప్రాముఖ్యత ఉంది. నేటికీ మార్కెట్లో కొన్ని మసాలాల ధరలు సామాన్యుడి ఊహకు అందని విధంగా ఉన్నాయి. ఈ ధర కేవలం మార్కెటింగ్ కారణంగానే కాకుండా వాటి ఉత్పత్తి, పరిమిత లభ్యత కారణంగా కూడా ఏర్పడుతుంది. దాదాపు ప్రతి ఇంటి వంట గదిలో మసాలా దినుసులు ఉంటాయి. ఇవి వంటల రుచిని పెంచడానికే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. అయితే ఇందులో కొన్ని మసాలా దినుసులకు బంగారంతో సమానమైన ప్రాముఖ్యత ఉంది. నేటికీ మార్కెట్లో కొన్ని మసాలాల ధరలు సామాన్యుడి ఊహకు అందని విధంగా ఉన్నాయి. ఈ ధర కేవలం మార్కెటింగ్ కారణంగానే కాకుండా వాటి ఉత్పత్తి, పరిమిత లభ్యత కారణంగా కూడా ఏర్పడుతుంది. కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసుగా పరిగణించబడుతుంది. కుంకుమపువ్వును క్రోకస్ అనే పువ్వు సున్నితమైన భాగాల నుంచి తయారు చేస్తారు. ఒక కిలో కుంకుమపువ్వును పొందడానికి లక్షలాది పువ్వులు అవసరం. ఈ ప్రక్రియ మొత్తం చేతితోనే చేస్తారు. అందుకే ఒక కిలో కుంకుమపువ్వు ధర సుమారు రూ.3 లక్షల వరకు ఉంటుంది. ఇంగువను ఒక ప్రత్యేకమైన మొక్క జిగురు నుంచి తయారు చేస్తారు. దీనిని సాగు చేసి, జిగురును తీసే ప్రక్రియ చాలా కష్టమైనది, సమయం కూడా ఎక్కువగా తీసుకుంటుంది. మన దేశంలో స్వచ్ఛత రకాన్ని బట్టి ఇంగువ ధర కిలోకు రూ. 10,000 నుండి రూ. 35,000 వరకు ఉంటుంది. ప్రత్యేకమైన సువాసనకు ప్రసిద్ధి చెందిన యాలకులను మసాలా దినుసుల రాణి అని పిలుస్తారు. యాలకుల సాగుకు నిర్దిష్ట వాతావరణ పరిస్థితులు అవసరం. దీనిని పూర్తిగా చేతితోనే కోయాలి. ప్రస్తుతం, యాలకుల మార్కెట్ ధర కిలోకు సుమారు రూ. 2,850గా ఉంది. లవంగాలు వాస్తవానికి ఎండిన పూల మొగ్గలు. వాటిని సరైన సమయంలో కోయడం వల్ల వీటిని తయారు చేస్తారు. ప్రధానంగా ఇండోనేషియాలో ఉత్పత్తి అయ్యే లవంగాల ధర ప్రస్తుతం కిలోకు రూ. 1,300 నుంచి రూ. 2,299 మధ్య ఉంది. చెట్టు బెరడు నుంచి తయారయ్యే దాల్చినచెక్క అత్యంత స్వచ్ఛమైనదిగా, ఖరీదైనదిగా పరిగణించబడుతుంది. ఇది శ్రీలంకలో ఉత్పత్తి అవుతుంది. నాణ్యతను బట్టి దాల్చినచెక్క ధర కిలోకు రూ. 600 నుండి రూ. 1500 వరకు



# ఉతకకుండా కొత్త డ్రెస్‌లు వేసుకుంటున్నారా?



చాలా మంది కొత్త డ్రెస్ లు వేసుకోవడానికి ఇష్టపడతారు. అయితే, అసలు వాష్ చేయకుండా వేసుకోవడం మంచిదేనా? అయితే, కొన్ని సందర్భాల్లో అయితే ఇది ప్రమాదకరంగా మారనుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు, అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. మనలో చాలా మంది కొత్త డ్రెస్ లు వేసుకోవడానికి ఇష్టపడతారు. అయితే, అసలు ఇలా వేసుకోవడం మంచిదేనా? కొన్ని సార్లు అయితే ఏం కాదు కానీ, మరి కొన్ని సందర్భాల్లో అయితే ఇది ప్రమాదకరంగా మారనుంది. అంతేకాదు, అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కొత్త డ్రెస్‌లు ఉతకకుండా వేసుకోవడం వలన చర్మ సమస్యలు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, షాపింగ్ మాల్స్ లో అందరూ చేసే పని ఇది. బట్టల షాప్ లోకి వెళ్ళగానే ట్రైల్స్ వేస్తారు. ఎందుకంటే, వీటి తయారీకి అనేక రంగులు వాడుతారు. ఇంకా వీటిలో ఫార్మాల్డిహైడ్ వంటి రసాయనాలు కూడా వాడతారు. ఇవి అంత మంచివి కావు. కాబట్టి, వీటిని వేసుకునేటప్పుడు ఒకటికి రెండు సార్లు అలోచించి వేసుకోండి. ఇంకా చాలా మంది షోరూమ్‌లలో ట్రయల్ వేస్తారు. దీని వలన చర్మ వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా, పిల్లల చర్మం సెన్సిటివ్ కాబట్టి, వారికి ఇలాంటి దుస్తులను ఉతికిన తర్వాతే వేయండి లేదంటే అనారోగ్య మస్యలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.



## ఏంటీ ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడా..?

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 ఏడీ' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళుతుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ నేడు కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ఫైనల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.

## బాడీ షేమింగ్‌తో నరకం చూశా.. 15 రోజులు ఆసుపత్రిలో చికిత్స





ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తెగా ప్రేక్షకులకు పరిచయమైన సుప్రిత ఇటీవల తన వ్యక్తిగత జీవితంలోని కఠిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సోషల్ మీడియా స్టార్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, ప్రస్తుతం హీరోయిన్‌గా సినీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రిత, సోషల్ మీడియాలో ఎదురైన విమర్శలు, బాడీ షేమింగ్ కామెంట్లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు. బరువు తగ్గాలనే ఆరాటంలో తాను అనుసరించిన తప్పుడు ఆహారపు అలవాట్లు తన ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాయని వెల్లడించారు.రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తర్వాత ఒక్కసారిగా హెవీ ఫుడ్ తీసుకునేదాన్ని. దీంతో వాంతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చాయి. 15 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. నీళ్లు తాగినా కూడా పడని పరిస్థితి. ఆ నొప్పి తట్టుకోలేక ఒక దశలో 'నన్ను చంపేయండి' అని అమ్మను అడిగాను అంటూ తన అనుభవాన్ని వివరించారు.

## బన్నీ సీక్రెట్స్ వైరల్.. అల్లు అర్జున్‌పై శిరీష్ సరదా కామెంట్స్!



పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా 'పుష్ప' సినిమాతో ఆయన రేంజ్ అమాంతం పెరిగిపోయింది. ఉత్తరాదిలో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుని, టాప్ స్టార్‌ల సరసన నిలిచాడు. దీంతో బన్నీతో సినిమా చేయడానికి పలువురు దర్శకులు ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి సమయంలో ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఆయన తమ్ముడు అల్లు శిరీష్ చేసిన కామెంట్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. గతంలో అల్లు శిరీష్, నటుడు అలీ హోస్ట్ చేసిన 'అలీతో సరదాగా' కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యాడు. ఆ సందర్భంగా తన అన్న అల్లు అర్జున్ గురించి సరదాగా మాట్లాడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలను పంచుకున్నాడు. శిరీష్ మాట్లాడుతూ, చిన్నప్పుడు బన్నీకి చదువు అంతగా రాదని సరదాగా చెప్పాడు. "అమ్మ రాత్రంతా కూర్చోబెట్టి ఎంత చదివించినా, ఉదయానికి చదివింది మొత్తం మర్చిపోయేవాడు. పరీక్షల్లో కూడా పెద్దగా రాసేవాడు కాదు" అంటూ నవ్వుతూ చెప్పిన వ్యాఖ్యలు ఇప్పుడు మళ్లీ వైరల్ అవుతున్నాయి. ఇక మరో సందర్భంలో తమ అన్నదమ్ముల మధ్య ఉన్న అనుబంధాన్ని కూడా శిరీష్ వివరించాడు. "నేను ఏ కొత్త డ్రెస్ వేసుకున్నా ముందుగా బన్నీ వేసుకునేవాడు. తర్వాత నేను వేసుకుంటే అందరూ 'ఇది బన్నీ డ్రెస్ కదా' అని అడిగేవారు" అంటూ చిన్ననాటి సంఘటనలను గుర్తు చేసుకున్నాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుండగా, అభిమానులు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు బన్నీ చిన్నప్పటి విషయాలు తెలిసి ఆశ్చర్యపోతుండగా, మరికొందరు అన్నదమ్ముల బాండింగ్‌ను మెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా, అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నాడు. 'పుష్ప 2' విజయానంతరం ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు దర్శకుడు అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ పోస్టర్‌లో బన్నీ లుక్ పూర్తిగా భిన్నంగా ఉండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.



## 'వారణాసి' షూటింగ్‌కు నీటి కష్టాలు... రాజమౌళి ప్లాన్‌కు బ్రేక్ పడిందా!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. భారీ బడ్జెట్‌తో శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై నిర్మితమవుతున్న ఈ చిత్రం కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భారీ సెట్లు నిర్మించారు. ముఖ్యంగా రాజేంద్రనగర్‌లోని గగన్‌పహాడ్ ప్రాంతంలో వేసిన సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమాలో భాగంగా నీటి అడుగున జరిగే కొన్ని సన్నివేశాలను చిత్రీకరించేందుకు రాజమౌళి ప్లాన్ చేశారట. ఇందుకోసం భారీ స్థాయిలో నీరు అవసరమవుతుందని, దాదాపు 10 వేల లీటర్ల సామర్థ్యం గల 150 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయాలని నిర్మాణ సంస్థ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డును సంప్రదించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎండలు తీవ్రంగా ఉండటం, నగరంలో నీటి డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ అభ్యర్థనను వాటర్ బోర్డ్ తిరస్కరించిందని వార్తలు వినిపిస్తున్నాయి. సరఫరా చేసే నీటిని శుద్ధి చేసి వినియోగించుకోవాలని, ట్యాంకర్ ఛార్జీలను నిర్మాతలే భరిస్తారని లేఖలో పేర్కొన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అంతటి నీటిని అందించడం సాధ్యం కాదని అధికారులు తెలిపినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. ఇక మరోవైపు మహేష్ బాబు ఇటీవల జర్మనీకి వెళ్లి బ్లాక్ ఫారెస్ట్‌లో ట్రెక్కింగ్, ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. త్వరలోనే తదుపరి షెడ్యూల్ ప్రారంభం కానుండగా, మే 18 నుంచి అండర్‌వాటర్ సన్నివేశాల షూటింగ్ చేపట్టాలని చిత్రబృందం యోచిస్తోంది. ఈ సినిమాలో మహేష్ బాబు ద్విపాత్రాభినయం పోషిస్తుండగా, 'రుద్ర' మరియు 'శ్రీరాముడు' పాత్రల్లో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తుండగా, సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ భారీ చిత్రం గురించి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నీటి వివాదం నిజమా కాదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది.

## త్రిష బర్త్ డే స్పెషల్.. పోస్టర్ విడుదల, అవనిగా మెప్పించనున్న చెన్నై చంద్రం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా ఈ పాత్ర చుట్టూనే సినిమా నెరేషన్ తిరిగే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే, ఈ పాత్రలో ఎక్కువ ఎమోషనల్ వెయిట్, డెప్త్ ఉండబోతుందని తెలుస్తోంది. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్‌కే పరిమితం కాకుండా, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా అవని పాత్ర ఉండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు 'విశ్వంభర' ఒక స్ట్రాంగ్ కంబ్యాక్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో పవర్‌ఫుల్ పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు మరో మైలురాయిగా మారవచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మెగాస్టార్ చిరంజీవి-త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ప్రధాన హైలైట్. గతంలో వీరిద్దరి మధ్య ఉన్న ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా మలచబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఇద్దరి ట్రాక్ సినిమా ఎమోషనల్ కోర్‌గా నిలుస్తుందని టాక్. ఈ చిత్రానికి దర్శకుడు వశిష్ట విజువల్ ట్రీట్ ఇవ్వడానికి భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాయని సమాచారం. దీంతో 'విశ్వంభర' విజువల్‌గా కూడా అద్భుతంగా ఉండనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ అనిపించే స్థాయిలో ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో రూపొందుతోంది. మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశముంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967